# అర్థరహిత ఆరోపణలు చేయొద్దు



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 10 ఫిబ్రవరి , 2026 | పేజీలు :08

# మంథని మున్సిపల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం



ప్రజాపక్షం/ముత్తారం : చివరి రోజు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంలో శ్రీపాదరావు విగ్రహం నుండి అంబేద్కర్ చౌక్ వరకు రోడ్ షో నిర్వహించడం జరిగింది.ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరుపేద కుటుంబాలకు అందజేస్తూ ము ందుకు వెళ్తుందని ఎక్కడ కూడా అవినీతి జరగకు ండా నేరుగా పేదలకు చేరవేస్తున్నామని రానున్న రోజులలో మరింత మంథ ని పట్టణాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళ్తామని అన్నారు.ము ఖ్యమంత్రి రేవ ంత్ రెడ్డి సహ కా రంతో మంథని నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకురావడం జరిగిందనీ అన్నా రు.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ 13 మంది అభ్యర్థులను గెలిపించడం ద్వారా మంథని ప ట్టణ అధిక నిధులు కేటాయించి అభివృద్ధి జరుగుతుందని పనిచేసే వారికే ఓటు వే యాలని కోరడం జరిగింది. ప్రతిపక్షాలకు ఓటు వేయడం వృధా అని తెలిపారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు, మహిళలకు డ్వాక్రా సంఘాల ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కుట్టుమిషన్ల ద్వారా మ హిళలకు జీవనోపాధి కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తాయని అ న్నారు.ఇప్పటికే మంథని మున్సిపల్ కార్యాలయం సంబంధించినటువంటి నిర్మాణ పనులు జరుగుతున్నాయి,దరఖాస్తుదారులు ఎవరైనా వచ్చిన వెంటనే దరఖాస్తుకు స ంబంధించి పూర్తి వివరాలు సేకరించి వారికి త్వరితగతిన విచారణ చేసి పనులు చే స్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.ప్రతి ఒక్కరికి వైద్యం అందాలనే ఉద్దేశంతో మంథనిలో ఐదు పడగల డయాసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎం పీడీవో ఆఫీస్ దగ్గర్లో నూతన 50 పడకల ఆసుపత్రికి నిర్మాణ పనులు జరుగుతున్నాయని త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చే శారు.రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్న అభ్యర్థులను గెలిపించుకొని మన మంథని పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని ప్రతి ఒక్కరూ చేతి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ 13 వార్డు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు మంథని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 13 వార్డులకు సంబంధించిన మున్సిపల్ కాంగ్రెస్ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,మహిళా నాయకులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# సినిమా, నిర్మాణ రంగాలలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి** :సినిమా ,నిర్మాణ రంగాలలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు అందిస్తున్నామని ఆసక్తి గల వారు జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో 3 నెలల పాటు సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్, డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్, డిజిటల్ డిజైన్ & సోషల్ మీడియా మేనేజ్మెంట్ , కన్స్ట్రక్షన్ సేఫ్టీ, మెకానికల్, కన్స్ట్రక్షన్ ఎలక్ట్రిషన్ ఎన్విరాన్మెంటల్, సర్వేయర్, సూపర్వైజర్, మెకానికల్ ఎలక్ట్రికల్, ప్లంబింగ్,ఫినిషింగ్ స్కూల్ ప్రోగ్రాం వివిధ కోర్సులలో నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. సినిమా కోర్సు కు 10వ తరగతి, నిర్మాణరంగ కోర్సులకు డిప్లమా, ఐటిఐ, బీటెక్ ఉత్తీర్ణత ఉండాలని,హైదరాబాద్ కొండాపూర్ లోని న్యాక్ అకాడమీలో శిక్షణ ఉంటుందని అన్నారు.ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని,కోర్సు పట్ల ఆసక్తి గలవారు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో రూమ్ నెంబర్ 225 లో గల జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో సంబంధిత ధృవ పత్రాలతో తమ పేర్లు ఫిబ్రవరి 20 లోపు నమోదు చేసుకోవాలని , ఇతర వివరాలకు 9963313318, 9000294176 నెంబర్ల నందు సంప్రదించాలని ఆ కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రాథమిక అభ్యాస అధ్యయనం మోడల్ పరీక్షలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్:**ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చదువును అంచనా వేసే అధ్యయనం ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ లో భాగంగా విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గోపాలపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. 3వ తరగతి విద్యార్థులతో గణితం, ఆంగ్ల పాఠాలు చదివించారు. ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ కి సంబంధించిన మోడల్ టెస్ట్ పేపర్లలోని పలు ప్రశ్నలను అడుగుతూ విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీలో భాగంగా జిల్లాలోని ఏ పాఠశాలలోనైనా విద్యార్థులకు ర్యాండమైజేషన్ విధానంలో పరీక్షలు జరుగుతాయని, అందువల్ల ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతో ఎఫ్.ఎల్.ఎస్ కి సిద్ధం చేయాలని అన్నారు. విద్యార్థులకు తరచూ మాక్ టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు ఎప్పటికప్పుడు ఈ అంశంపై సమీక్ష నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. బుధవారం బోధన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యా సంవత్సరం కొద్దికాలమే ఉన్నందున ప్రతి విద్యార్థి పై శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి వాసవి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి




వివరాలు మెయిన్‌లో...

## అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి..

**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని మూడవ డివిజన్ లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాశెట్టి లత శేఖర్ సోమవారం డివిజన్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లత శేఖర్ డివిజన్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ డివిజన్ లో ప్రధాన సమస్యలైన సిసి రోడ్లు, డ్రైనేజీలు,తాగునీటి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. స్మశాన వాటిక నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన వీధుల్లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లు అవసరం ఉన్న చోట ఏర్పాటు చేయిస్తానన్నారు. కాలనీల్లో మురుగు నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటానని అన్నారు. మూడవ డివిజన్ కార్పోరేటర్‌గా తనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ ర్యాలీలో డివిజన్ లోని మహిళలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని గెలిపించండి

### మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు



**ప్రజాపక్షం/కరీంనగర్:**గత ప్రభుత్వ హయాంలో భూ కబ్జాలకు పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను, నిత్యం మతాల మధ్య, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపి అభ్యర్థులను మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఓడించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి లతశ్రీ కసిరెడ్డిని గెలిపించాలని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా సోమవారం 57వ డివిజన్ గణేష్ నగర్ లో ఎమ్మెల్యే సత్యనారాయణ సిపిఐ అభ్యర్థి లతశ్రీ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయం చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ప్రచార సభలో సత్యనారాయణ మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిందని, నల్ల డబ్బు వెలికి తీసి ప్రజలకు అందిస్తామని వాగ్దానాలు ఇచ్చి మరిచిపోయిందని, నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్న సమయంలోనే పార్లమెంటుపై దాడి జరిగిందని, కాశ్మీర్లో కాల్పులు జరిగాయని, పక్కనున్న చైనాతో గాని శ్రీలంకతో గాని ఏ ఇతర దేశాలతో కూడా మోడీ ప్రభుత్వం సఖ్యతగా లేదని, కాంగ్రెస్ హయాంలో ఎలాంటి దాడులు జరగలేదని అన్నారు. బండి సంజయ్ నోరు విప్పితే హిందువులమని ప్రగల్భాలు పలుకుతాడని, ఓట్లపుడే హిందువులు గుర్తుకు వస్తారని,ఇక్కడ నివసించే వారంతా హిందువులు కాదా, దేవుళ్లను మొక్కడం లేదా ఆయన కంటికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా సంక్షేమ మే ధ్యేయంగా పని చేస్తూ ప్రజాపాలన అందిస్తున్నామని, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని,గణేష్ నగర్ లో మహిళా సంఘాల వారికి మహిళా భవనం మంజూరుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి లత శ్రీ కసిరెడ్డి నీ భారీ మెజారిటీతో కార్పోరేటర్ గా గెలిపించాలని ఎమ్మెల్యే సత్యనారాయణ ఓటర్లను కోరారు.ఈ ఎన్నికల ప్రచార కార్పొరేటర్ అభ్యర్థి లత శ్రీ కసిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ ఎంపీపీ ఉట్కూరి వెంకటరమణ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పున్నం మహేశ్, మల్లిఖార్జున శైలజ, కాళిదాసు రేణుక, నందికొండ అంజిరెడ్డి, సిపిఐ నాయకులు కసిరెడ్డి, సురేందర్ రెడ్డి, సమ్మయ్య, న్యాలపట్ల రాజు పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, మణికంఠ రెడ్డి, మచ్చ రమేష్, రామారావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 144 సెక్షన్ అమలు

**ప్రజాపక్షం/కరీంనగర్:**జిల్లాలోని మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పోరేషన్ లో ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ (గతంలో 144 సెక్షన్) విధిస్తూ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పైన పేర్కొన్న ప్రాంతాల్లో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటంపై నిషేధం విధించడమైనది. కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్, చొప్పదండి, హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని పేర్కొన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం ఆరు గంటల నుండి 12వ తేదీ ఉదయం ఆరు గంటల వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని, ఏదైనా చట్టబద్ధమైన సమావేశాలు లేదా కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తే, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా, శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## 12న దేశవ్యాప్త సమ్మెకు ఎఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు

**ప్రజాపక్షం/కరీంనగర్:**కేంద్ర ప్రభుత్వ కార్మికవర్గ వ్యతిరేక, యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. వాల్ పోస్టర్ ను గణేష్ నగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు, జాతీయ ఆస్తులు మరియు అవసరమైన ప్రజా సేవల ప్రైవేటీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా సమ్మె నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ ఫలితంగా ఉద్యోగాలు కోల్పోవడం, కార్మిక హక్కులను హరించివేయడం మరియు సామాజిక భద్రత నిరాకరణ, యువత మరియు శ్రామిక ప్రజలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. కష్టపడి సాధించుకున్న కార్మిక హక్కులను పలుచన చేసిన, కార్మిక సంఘాలను బలహీనపరిచి, వ్యాపారం చేయడం సులభతరం పేరుతో సంస్థాగతమైన దోపిడీకి కారణమైన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ లేబర్ కోడ్‌లు ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనాలు మరియు సురక్షితమైన పని పరిస్థితులను హరిస్తాయని, ముఖ్యంగా యువకులు, కాంట్రాక్ట్ కార్మికులకు నష్టదాయకమన్నారు. యువతలో నిరుద్యోగం ఆందోళనకర స్థాయికి చేరిన తరుణంలో, తగిన ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వం నిరాకరించడం మొత్తం తరాన్ని అభద్రత మరియు నిరాశలోకి నెట్టివేస్తోందన్నారు. ఈ నెల12న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని జిల్లాల్లో ఏఐవైఎఫ్ నాయకత్వం చురుగ్గా పాల్గొని, మద్దతు ప్రకటిస్తూ, కార్మికవర్గంతో భుజం భుజం కలిపి ప్రైవేటీకరణ, కార్మిక హక్కుల నిర్వీర్యం, నిరుద్యోగానికి వ్యతిరేకంగా తమ ఐక్య గళాన్ని వినిపిస్తుందని వారు తెలిపారు. ఈ విడుదల కార్యక్రమంలో ఏఐవైఎఫ్నగర కార్యదర్శి చెంచల మురళి, అవినాష్, భరత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

**ప్రజాపక్షం/కరీంనగర్:**కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ఎంఐఎం పార్టీ నాయకులకు మధ్య 100 కోట్ల రూపాయల ఒప్పందము కుదిరిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. బండి వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సోమవారం కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చట్టపరమైన చర్య తీసుకోవాలని, నిరాధారమైన ఆరోపణలుగా తేలితే ఇందిరా చౌక్ వద్ద బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి, ఆర్.టి.ఎ మెంబర్ పడాల రాహుల్ తో పాటు పలువురు నాయకులతో కూడిన కాంగ్రెస్ పార్టీ బృందం కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ఘోర వైఫల్యం

### మీడియా సమావేశంలో ఏఐఎఫ్‌బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్:**ఉమ్మడి కరీంనగర్‌లో ఫార్వర్డ్ బ్లాక్ మెజారిటీగా 26 సీట్లు గెలుస్తుందని మీడియా సమావేశంలో ఏఐఎఫ్‌బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని, బీజేపీ బీఆర్ఎస్ లోపాయి కారి ఒప్పందం చేసుకున్నాయని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బి) రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి విమర్శించారు. సోమవారం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యాలయంలో ఏఐఎఫ్‌బి జిల్లా కార్యదర్శి బండారి శేఖర్, జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జోజి రెడ్డి మాట్లాడుతూ, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రజల కోసం ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ నేత బండి సంజయ్ కార్పొరేషన్‌కు ఎన్ని నిధులు తీసుకొచ్చారో ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. బిజెపికి ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్మార్ట్ సిటీ పేరుతో భారీ అవినీతి జరిగిందని, ఆ దోపిడీని ప్రజలు ప్రత్యక్షంగా చూశారని, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేశాయన్నారు. అనంతరం ఏఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ ఉనది జిల్లాలో 10 మున్సిపాలిటీలు,2 కార్పొరేషన్ లో 132 చోట్ల ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, ప్రజలు సరైన ఆలోచనతో సింహం గుర్తుపై ఓటు వేసి ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జాగృతి అధ్యక్షులు గుంజపాడుగు హరిప్రషాద్, ఫార్వర్డ్ బ్లాక్ నగర అధ్యక్షులు సత్యారావు, నాయకులు ముత్యాల విజయ్ కుమార్, ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు వరాల శ్రీనివాస్, సుధా వైష్ణవి, రాజు కుమార్ , శీలం శ్రీనివాష్, జాగృతి నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి శ్రీ మాత డెవలపర్స్ చైర్మన్ కాసర్ల రాజు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**పట్టణానికి చెందిన శ్రీ మాత డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కాసర్ల రాజు సోమవారం న్యూ ఢిల్లీలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ మాత డెవలపర్స్ చైర్మన్ కాసర్ల రాజు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించగా ఆయన కోరిక మేరకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆహ్వానించారు. ఈ సందర్భం గా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కాసర్ల రాజు కృషి చేయాలని కోరారు. అనంతరం కాసర్ల రాజు మాట్లాడుతూ తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీకి పూర్తి విధేయుడుగా ఉంటూ పలు కార్యక్రమాల్లో చురుకుగా ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శ్రీమత డెవలపర్స్ డైరెక్టర్లు కోట మల్లేష్, బొడ్డు సుమన్, బొడ్డుపల్లి రవి, బండ రాజయ్య, వేల్పుల రమేష్, ఓ శ్రీధర్. సంపత్, సురేష్, శ్రీనివాస్,మల్లేష్, సతీష్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు

### ఎస్పి అశోక్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల :** గ్రీవెన్స్ డేలో ఫిర్యాదు చేసిన బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురి బాధితుల వద్ద ఎస్పీ వినతి పత్రాలు స్వీకరించారు. సమస్యలపై చర్చించి మాట్లాడారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా గ్రీవెన్స్ డేను నిర్వహిస్తున్నామన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మట్లాడి వినతులు స్వీకరించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ అదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత,నగదు రహిత లావాదేవీలపై అవగాహన

**ప్రజాపక్షం/ముత్తారం :** బ్యాంక్ ఖాతాదారులు కేవైసీ ప్రాధాన్యతను గుర్తించడం, నకిలీ కాల్స్, మోసపూరిత సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండటం, సురక్షితమైన డిజిటల్ లావాదేవీలు చేయడం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం అవగాహన కార్యక్రమం సోమవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ ఆవరణంలో అవగాహన సదస్సు నిర్వహించారు.సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్క ఖాతాదారుడు కేవైసీ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయించాలనే ఉద్దేశంతో గ్రామ ప్రజలందరికీ కేవైసీ పై అప్డేట్ చేయించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్,కే.డి. సి.సి.బి బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్, క్యాషియర్ రాజు అలాగే కాల్వ శ్రీరాంపూర్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ వరుణ్ తో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కేవైసీ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అకౌంట్ ఉన్నవారికి ఉండవలసిన జాగ్రత్తల గురించి బ్యాంకులో ఉన్నటువంటి అనేక విషయాల పైన అవగాహన నిర్వహించడం జరిగింది.

## ఎన్నికల్లో గులాబీ జెండాదే విజయం

**ప్రజాపక్షం/జగిత్యాల :**మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండాదే విజయమని కరీంనగర స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రమణ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో సోమవారం రమణ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మున్సిపాలిటీలు ఆర్థిక స్వాలంబనే ధ్యేయంగా రాజ్యాంగం ప్రకారం అవకతవకలకు అవకాశం లేకుండా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనలో ఎక్కడ చూసిన సమస్యలే దర్శనమిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జగిత్యాల అభివృద్ధిపై వైరల్ అవుతున్న విడియోలు బీఆర్ఎస్ హయాంలో చేసినవే అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నుండి బయటకి వెళ్లిన వారిని తిరిగి పార్టీలో గడప కూడా తొక్కనీయమన్నారు. ఈ సమావేశంలో నాయకులు దావ సురేష్. ఐల్నేని వెంకటేశ్వర్ రావు, అల్లాల ఆనంద రావు, కొల్మల రమణ, శీలం ప్రవీణ్, ఆసీఫ్, అనంతుల గంగారుడ్డి, పడిగెల గంగా రెడ్డి, ప్రసాద్, నిరంజన్, మల్లేశం, గంగాధర్, సర్వేశ్వర్ ఉన్నారు.

## సామాజిక అంశాలపై పోలీస్ శాఖ విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/రాయికల్ :** జిల్లా ఎస్‌పిఅశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు రాయికల్ పట్టణం లోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠ శాల లో సోమవారం పోలీస్ కళాబృందం వారు సైబర్ క్రైమ్,గంజాయి నిర్మూలన, షీ టీమ్, మానవ అక్రమ రవాణా మరియు సైబర్ మోసాలు నివారణ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భ ంగా కళాబృందం సభ్యులు పాటలు పాడు తూఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు, రవీందర్,అలీ,రాజా గంగ జమున,సత్యనారాయణ, నాగరాజు, పద్మ జ,తిరుమల,వనిత, శ్రీకాంత్, గంగాధర్ పోలీస్ సిబ్బంది పూజిత, కమల్, రమేష్, సత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలుస్తుంది

**ప్రజాపక్షం/కొడిమ్యాల :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాకల మల్లేశం ఆదివారం మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చొప్ప దండి మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం నాయకత్వం లో మెజారిటీ కౌన్సిలర్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకొని మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోబోతుంది అని వారు చెప్పారు. ప్రజలు అభివృద్ధి చెసే నాయకులకు పార్టీకి మాత్రమే ఓటు వేస్తారాని తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియోజకవర్గం ను విద్యా, వైద్యా రంగాలను ప్రజలకు మెరుగైన విదంగా అందుబాటులోకి తీసుకొచ్చి స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గం ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారు అని చెప్పారు.రానున్న రోజులలో చొప్పదండి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయటానికి చొప్పదండి పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు గిఫ్ట్ ఇవ్వబోతున్నారు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాకల మల్లేశం తెలిపారు.

## హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో గల శ్రీ దుబ్బ రామేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు సోమవారం చేపట్టారు. మొత్తం 10,37,371 రూ.లు సమకూరినట్లు ఆలయ ఈవో శ్రీమతి వి. అనూష వెల్లడించారు. ఇందులో 9,33,142 నోట్లు, 1,04,229 నాణేలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి, దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పోరండ్ల శంకరయ్య, రెనోవేషన్ కమిటీ సభ్యులతో పాటు శ్రీలలితా సేవా సమితి సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ఎస్ఐగీత బందోబస్తు నిర్వహించారు.

# 45 స్థానాలను బిజెపి కైవసం చేసుకోవడం తథ్యం

### తీగలగుట్టపల్లి, చింతకుంట ఎన్నికల ప్రచార సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్

**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ గా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మొత్తం 66 డివిజన్లకు గాను బిజెపి 45 స్థానాలను కైవసం చేసుకోవడం తథ్యమన్నారు. మేయర్ పీఠంబిజెపికి అప్పగిస్తే, కరీంనగర్ ప్రజల రక్షణ కవచంగా మారి భూకబ్జాదారులు, డ్రగ్స్ అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచార చివరి రోజైన సోమవారం కరీంనగర్ లోని తీగల గుట్టపల్లి, చింతకుంటలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొని 2వ డివిజన్ అభ్యర్థి కొలగాని శ్రీనివాస్, 3వ డివిజన్ అభ్యర్థి సాధినేని లావణ్య, 14వ డివిజన్ అభ్యర్థి గుంజేటి శివకుమార్, 15వ డివిజన్ అభ్యర్థి సోమిరెడ్డి కరుణలను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సీహెచ్.విఠల్ తోపాటు స్థానిక బిజెపి నేతలు పాల్గొన్నారు.

**ఆర్ఒబి ఆలస్యానికి కాంగ్రెస్ పార్టీ కారణం**

ఆర్ఒబి పనులకు ఆలస్యంలో మొదటి దోషి కాంగ్రెస్ పార్టీ అని, గతంలో ఇఆర్ఒబి కోసం రూ.110 కోట్లు నాలుగేళ్ల కిందట మంజూరు చేయించుకొచ్చానని, బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకుండా కిరికిరి పెడితే, ఇక వీళ్ళతో లాభం లేదని, కేంద్రం నుంచి సేతుబంధు పథకం కింద మొత్తం రూ.154 కోట్లు మంజూరు చేయించుకొచ్చానన్నారు. వాటితోనే ఈ పనులు జరుగుతున్నాయని, పనులు ఆలస్యంగా కావడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన భూసేకరణను కావాలని ఆలస్యం చేస్తూ బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కానీ ప్రజలకు బండి సంజయ్ చేసిన కృషి తెలుసని అన్నారు. చాలా సార్లు కాంట్రాక్టర్ తో పాటు అధికారులను పై ఆగ్రహం వ్యక్తం చేశానని, పలుమార్లు సమీక్షలు పెట్టానని, ఇక్కడికి వచ్చి పనులను పరిశీలించానన్నారు. తీగల గుట్టపల్లి చౌరస్తా నుంచి ప్రతిమ ఆస్పత్రి వరకు ఈ రోడ్డును వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ ని రూపాయలు రూ.29 కోట్లతో సుందరంగా ఆధునికరించామన్నారు. 3వ డివిజన్ లో అమృత 2.0 తాగునీటి పైప్లైన్ల నిర్మాణము పనులు రూపాయలు 132 కోట్లతో కరీంనగర్ కార్పొరేషన్కు నేను తెచ్చిన నిధులతో ఈ పనులు జరుగుతున్నాయన్నారు.

# పోలింగ్ సిబ్బంది మూడో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పోలింగ్ అధికారులు, సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ సోమవారం నిర్వహించారు. జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, నోడల్ అధికారి భారతి, ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**పోలింగ్ రోజున పబ్లిక్ హాలిడే..**

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో ముందు రోజు (ఈ నెల 10 వ తేదీన మంగళ వారం) అలాగే పోలింగ్ రోజున (ఈ నెల 11 వ తేదీన బుధవారం) సెలవులు ప్రకటించినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ నెల 11వ తేదీన బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహించే కేంద్రాల్లో ముందు రోజు అలాగే పోలింగ్ రోజు సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని విద్యా సంస్థలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కార్యాలయాలకు స్థానిక సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కార్పొరేషన్లు, సంస్థల ఉద్యోగులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ రోజున ఈ నెల 11వ తేదీన సెలవు వర్తిస్తుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

# నిర్దేశించిన 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :**ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి 11 సాయంత్రం 5 గంటలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగుస్తుందని, ఫిబ్రవరి 9 సాయంత్రం ఐదు గంటల నుంచి సైలెంట్ పీరియడ్ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సైలెన్స్ పీరియడ్ అమలు అవుతుందన్నారు.సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించామన్నారు.

48 గంటల పా టు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం ని ర్వహించ డానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించ డానికి వీలు లేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎ క్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాలను వచ్చిన వారు వారి ప్రాంతాలకు వెళ్లిపోవాలన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని కలెక్టర్ తెలిపారు. 48 గ ంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ కార్యక్రమాలు..?

### పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ కార్యక్రమాలను నిర్వహించడంపై విద్యాశాఖ కఠినమైన నిబంధనలను అమలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో మాత్రం ఇవేమీ పట్టనట్లుగా ఓ కార్యక్రమం నిర్వహించిన సంఘటన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లోని అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది.ప్రభుత్వ పాఠశాలలో సోమవారం రైతులకు సంబంధించిన ఒక కార్యక్రమం పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారు. ఇదే విషయంపై సంబంధిత మండల విద్యాధికారి హరిప్రసాద్ ని ప్రజాపక్షం వివరణ కోరగా ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్ వ్యక్తులు కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి లేదు పాఠశాలలో ఎవరైనా ప్రైవేట్ వ్యక్తులు కార్యక్రమం నిర్వహించినట్లు తన దృష్టికి రాలేదని ఎవరైనా కార్యక్రమాన్ని నిర్వహించినట్లయితే చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో మూడవ తరగతికి ఆంగ్లం, గణితం బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం మోడల్ స్కూల్లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి బండారి మధు హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య ఏ విధంగా అందుతుందో తెలుసుకోవడానికి కేంద్రప్రభుత్వం ఈ నెల 26న నిర్వహించనున్న ఎఫ్ఎల్ఎస్ ఎగ్జామ్ కొరకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ,ఈ ఎగ్జామ్ లో మన రాష్ట్రాన్ని దేశస్థాయిలో ముందు ఉంచాలని ఉపాధ్యాయులకు ఎంఈఓ సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్పిలు ప్రవీణ్ ,శ్రీధర్, శివకుమార్, సిఆర్పిలు రవీందర్ ,శివరాం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీ పట్టివేత

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :**మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామ శివారులోని గోదావరి నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను లారీలో లోడ్ చేసుకుని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి తరలిస్తుండగా ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద సోమవారం ఉదయం అక్రమ ఇసుక లారీని పట్టుకొని స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై నవీన్ తెలిపారు. గ్రామ పరిపాలన అధికారి తిరుపతి ఫిర్యాదు మేరకు డ్రైవర్ బుక్య వంశీ, లారీ యజమాని ఇస్లావత్ శంకరుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే బండ్లు సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తానని ఇసుక మాఫియాను ఎస్ఐ. నవీన్ హెచ్చరించారు.

## ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ

**ప్రజాపక్షం/జగిత్యాల :** ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికల నిర్వాహణకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు సోమవారం జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ నెల 11న జరుగనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాంకుడా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ భద్రత చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు కరుణాకర్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## ముగిసిన ప్రచార పర్వం.. మూగబోయిన మైకులు..

**ప్రజాపక్షం/రాయికల్ :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచార పర్వం ముగిసింది. హోరా హోరీగా సాగిన ప్రచార రథాల యొక్క మైకులు మూగపోయాయి. బుధవారం ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ప్రతి పార్టీ నుంచి అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారాలు నిర్వహించారు. మరి ఎన్నికల్లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి 13వ తారీకు వరకు వేచి చూడాల్సిందే. చైర్మన్ అదృష్టం ఎవరిని వరిస్తుందో అనేది ఓటర్ల చేతిలో ఉంది. అభ్యర్థులు మాత్రం భయపడుకుంటూ కాలం వెళ్ళదీస్తున్నారు.

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/వీణవంక:**ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌లో సభ్యత్వం పొందడానికి వచ్చిన అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వీణవంక ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ సిఈవో చందుపట్ల ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. వీణవంక సహకార సంస్థ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌కు ఎంపిక కావడం జరిగిందని, ఈ సంస్థలో సభ్యత్వం కోసం రూ.2 వేలు చెల్లించాలన్నారు. ఇందులో 750 మంది సభ్యులకు మాత్రమే అవకాశం ఉందని, కావున సొసైటీ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సంస్థలో సభ్యుల వ్యవసాయ అవసరాల నిమిత్తం వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల కొనుగోలుతో పాటు సభ్యుల ఆర్థికాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంచే నిధులు మంజూరు చేయబడతాయన ఈ సంధర్బంగా సిఇఒ ప్రకాష్‌రెడ్డి తెలిపారు.

# దక్షిణ కన్నడ కర్ణాటక క్యాంపుకు ఎంపికైన దూలం సురేష్

**ప్రజాపక్షం/వీణవంక:**భారత ప్రభుత్వ యువ జన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రం మంగుళూరులో ఈ నెల 12 నుంచి 16 వరకు వారం రోజుల పాటు జరగనున్న ఐఎస్‌వైఇపి క్యాంపుకు తెలంగాణ రాష్ట్రం నుంచి పలువురు ఎంపిక కాగా కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన దూలం సురేష్ ఎంపికైనట్లు , ఈ క్యాంపుకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువ అధికారి ఎం.వెంకట రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సురేష్ ఎంపిక పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంధర్బంగా సురేష్‌ను యువజన సంఘం అధ్యక్షుడు కర్రె నానిని, దూలం నరేష్‌తో పాటు యూత్ సభ్యులు పలువురు, అధికారులు, నాయకులు అభినందించారు.

# గీత కార్మికుడికి గాయాలు

**ప్రజాపక్షం/చొప్పదండి:**పట్టణంలో పోతిగంటి ఎల్లయ్య(48) గీత కార్మికుడు తాటి చెట్టుపై నుంచి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. ఎల్లయ్య ఉదయం తాళ్ల ఎక్కడానికి వెల్లి తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర మల్లేశం గౌడ్ తెలిపారు. గాయాలైన కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స జరుగుతున్నట్లు తెలిపారు.

# విద్యార్థులకు పెన్నులు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత



**ప్రజాపక్షం/రామడుగు:**మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుపురం పరశురామ్ గౌడ్ ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు అందజేశారు. వచ్చే నెలలో జరగబోయే 10వ తరగతి పరీక్షల దృష్ట్యా విద్యార్థులు ఇప్పటినుంచి శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు.వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బసరవేని అజ య్, సిరికొండ సాయితేజ, యువకులు , ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నా రు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :**కేంద్ర ప్రభుత్వం నిధులతోనే తెలంగాణ రాష్ట్ర లో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని కేంద్ర సంస్కృతిక పర్యాటక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ ఎన్నికలలో భాగంగా రామగుండం వెళుతున్న కిషన్ రెడ్డి కి సుల్తానా బాద్ లో బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రచారం చాలా ఉధృతంగా కొనసాగించాం. రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ మధ్యలోనే పోటీ కొనసాగుతుందిఅని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పైన ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు గాని గ్యారెంటీ లు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని కిషన్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మున్సిపాలిటీల్లో పనిచేసే కార్మికులకు కనీసం వేతనాలు చెల్లించే పరిస్థితిలు కూడా లేవని తెలిపారు. విద్యుత్ దీపాలను మరమ్మత్తులు కూడా చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలను కొనసాగుతుందని అన్నారు. గతంలో 10 సంవత్సరాలు పాలించిన భారత రాష్ట్ర సమితి కానీ, ప్రస్తుతం రెండు సంవత్సరాలుగా పాలను కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ మున్సిపాలిటీలకు చిల్లి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏదైనా జారు అభివృద్ధి జరిగిందంటే అది ప్రధానమంత్రి మోడీ ఇస్తున్న సంక్షేమ పథకాలు ద్వారానే జరిగిందని కిషన్ రెడ్డి అన్నారు.బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్నికల ఇన్చార్జి రాణి రుద్రమ దేవి, జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడు మహేందర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు,రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి గొట్టిముక్కల సురేష్ రెడ్డి, గుర్రాల మల్లేశం , మండల అధ్యక్షుడు కందుల శ్రీను, మిట్టపల్లి ప్రవీణ్, కందునూరి కుమార్, మహేష్ పటేల్, శశి లతోపాటు బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ హెచ్చరించారు. సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి 11వ తేదీన ఎన్నికల పోలింగ్ పూర్తయ్యే వరకు భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) 2023 సెక్షన్ 163 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఆయన వెల్లడించారు. ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించరాదని, కర్రలు, కత్తులు, లాఠీలు, రాళ్లు, తుపాకులు లేదా ఏ ఇతర ప్రమాదకర ఆయుధాలను మోసుకెళ్లడం నిషేధమని, ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా లౌడ్ స్పీకర్లు, మైకులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ వినియోగించరాదని, ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించరాదని, ఓటర్లను భయపెట్టే విధంగా లేదా ప్రజా శాంతికి భంగం కలిగించే ఏ చర్య అయినా కఠినంగా నిషేధించబడిందని, పోలింగ్ ప్రాంతాలలో సినిమాటోగ్రాఫ్, టెలివిజన్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదని, ఈ నిషేధాజ్ఞలను ఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.విధించిన నిషేధాలు:

ముందస్తు అనుమతి లేకుండా ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది ఒకచోట కూడరాదు.

కర్రలు, కత్తులు, లాఠీలు, రాళ్లు, తుపాకులు లేదా ఏ ఇతర ప్రమాదకర ఆయుధాలను మోసుకెళ్లడం నిషేధం.

ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా లౌడ్ స్పీకర్లు, మైకులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ వినియోగించరాదు.

ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించరాదు.

ఓటర్లను భయపెట్టే విధంగా లేదా ప్రజా శాంతికి భంగం కలిగించే ఏ చర్య అయినా కఠినంగా నిషేధించబడింది.

పోలింగ్ ప్రాంతాలలో సినిమాటోగ్రాఫ్, టెలివిజన్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదు.

పోలింగ్ ముగిసే సమయానికి ముందు 48 గంటల నిశ్శబ్ద కాలంలో, సంగీత కచేరీలు, నాటకాలు లేదా ఇతర వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయడం నిషేధం.

పై నిషేధాజ్ఞలను ఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి, ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని కోరడమైనది.

# రెండేళ్లుగా లేని అభివృద్ధి ఎన్నికల ముందు గుర్తించిందా?

## బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జీ కొరుగంటి రమణారావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :**ప్రజలకు అబద్దాలు చెబితేనే గుడ్డిగా నమ్మి గత ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓట్లేసీ గెలిపించారనీ, మళ్ళీ అబద్దాలతోనే మున్సిపల్ ఎన్నికల్లో గెలుచేందుకు కుతంత్రాలు చేస్తుందనీ పెద్దపల్లి, సుల్తానాబాద్‌మున్సిపల్ ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఓరుగంటి రమణారావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగింపు రోజున బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో రమణారావు మాట్లాడుతూ అబద్దాల పునాదులపై గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రెండెళ్ళలో చేయలేని పనులను, మున్సిపల్ ఎన్నికలు ఉన్నాయనే నేపంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు హూటాహుటీనా అప్పటికప్పుడే ఎలాంటి ప్రోసీడింగ్లు లేని పనులకు శంకుస్థాపనలు చేసి మొము అభివృద్ధి చేస్తున్నామని ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారనీ తెలిపారు. రైతులకు యూరియా దొరకక అరిగోస పడుతున్నారనీ, రైతుబంధు ఇవ్వడం లేదనీ అరోపించారు. ఇస్తామన్న హామీలు మర్చిపోయారనీ తెలిపారు. అన్న పథకాలను తీసేశారనీ, కేసీఆర్ కిట్ ఇవ్వడం లేదన్నారు. అడబిడ్డల పెండ్లిలకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు. చదువుకునే విద్యార్థినిలకు నెలకు రూ.2500, వృద్ధాప్య ఫింఛన్లు 4. వేలు ఇస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి ఇవ్వడం లేదనీ విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో మళ్ళీ మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వాళ్ళు వస్తున్నారనీ వారిని నమ్మవద్దన్నారు. ఉద్యమ పార్టీ కోసం తెలంగాణ ప్రజలు అధికారంలోకి తీసుకువచ్చేందుకు శాయ శక్తుల పనిచేస్తున్నారనీ, సర్పంచు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పిన ప్రజల మరోసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని చూస్తుంటే అధికారం మదంతో కాంగ్రెస్ పార్టీ వారు బెదరింపులకు పాల్పడుతున్నారనీ అవేదన వ్యక్తం చేశారు. సుల్తానాబాద్ మున్సిపాలిటిలో 15 వార్డుల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల వారు గుర్తుకు ఓటేసి అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు పారుపెల్లి గుణపతి, నాయకులు కొడం అజయ్,జూపెల్లి సందీప్రావు, పాల రామారావు, తాళ్ళపళ్ళి మనోజ్ గౌడ్, కొయ్యడ అరుణ్ కుమార్, అనుమాల బాపురావు, గట్టు శ్రీనివాస్, శేఖర్, సంతోష్,పురం రమణ,గందే మల్లికార్జున్ శివకుమార్ తదితరులున్నారు.

# అబాకస్‌లో విన్నర్స్ విద్యార్థిని ప్రతిభ

**ప్రజాపక్షం/రామడుగు:**మండల కేంద్రం లోని విన్నర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల స్కూల్ విద్యార్థిని అబాకస్ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి జీనియస్ అవార్డు సాధించినట్లు స్కూలు కరస్పాండెంట్ పంజాల జగన్మోహన్ గౌడ్ తెలిపారు. విశ్వం ఎడ్యుటెక్ హైదరాబాద్ లో ఆదివారం నిర్వహించిన పోటీల్లో మినుకుల రిషిత జూనియర్ లెవెల్ 3 లో జీనియస్ అవార్డు పొందినట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన విద్యార్థినిని ఈ సందర్భంగా ఆయన అభినందించి పంజాల జగన్మోహన్ గౌడ్ మాట్లాడారు తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నామని కార్పొరేట్ కి దీటుగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం అవార్డు సాధించిన విద్యార్థిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# నిజాయితీ కలిగిన వ్యక్తిని గెలిపించండి : చెన్నమనేని దీప

**ప్రజా పక్షం/ వేములవాడ:** మున్సిపల్ ఎన్నికల పోరులో 24వ వార్డు రాజకీయం ఆసక్తికరంగా మారింది. బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న రాపల్లి శ్రీధర్ అనూహ్యంగా గెలుపు దిశగా ప్రయాణిస్తున్నారు బిజెపి వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ దీప వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తూ ఓటర్ల స్పందన తీరు రాపెల్లి శ్రీధర్ గెలుపు పక్కగా కనిపిస్తుంది అన్నారు .ప్రచారంలో భాగంగా దీప మాట్లాడుతూ. వేములవాడ అభివృద్ధికి బిజెపి కౌన్సిలర్లను గెలిపియాలని పిలుపునిచ్చారు అదే విధంగా 24వ వార్డు మహిళలందరూ శివ దీక్షలో ఉండి మీ దీవెనల కోసం మీ వార్డుకు వచ్చిన రాపల్లి శ్రీధర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శ్రీధర్ పట్టుదల గలవాడని, ఏదైనా పని కావాలంటే పట్టుబట్టి సాధించే కార్యశీలి అని కొనియాడారు.శ్రీధర్‌కు ఒక్క అవకాశం కల్పిస్తే వార్డు ప్రజలకు మెరుగైన మినరల్ వాటర్ సేవలు అందిస్తారని, మీలో ఒక్కడిగా ఉండి సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దే సత్తా ఆయనకు ఉందని, గతంలోఆయన చేసిన సేవలు అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ఐపిఎస్ పాఠశాల విద్యార్థుల సత్తా

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్‌లోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో అద్భుత ప్రతిభను కనబరిచి ఘన విజయం సాధించారు.ఆదివారం హైదరాబాద్ లో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో బహుమతులు గెలుచుకుని పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు.ఈ పోటీల్లో ఎం.కృతిక (3వ తరగతి) జూనియర్ విజువలైజేషన్ కేటగిరీలో ఛాంపియన్ అవార్డుతో మొదటి స్థానం,ఎం. రితన్య (6వ తరగతి) సీనియర్ అబాకస్ జీనియస్ అవార్డులో మూడవ స్థానం,హన్విక (5వ తరగతి) సీనియర్ అబాకస్ రైజింగ్ స్టార్ విభాగంలో నాలుగో స్థానం,మాన్విత (1వ తరగతి) స్టార్ జూనియర్ అబాకస్ జీనియస్ అవార్డులో మూడవ స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థుల ఈ ఘనత పాఠశాల స్థాయిని మరింత పెంచిందని పాఠశాల హర్షం వ్యక్తం చేశారు.నిరంతర శిక్షణ, క్రమశిక్షణ, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.ఈ సందర్భంగా విజేతలను ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన కరాటే విద్యార్థులు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ఒక్కినోవా స్పోర్ట్స్ కరాటే ఆధ్వర్యంలో 5వ రాష్ట్రస్థాయి కరాటే పోటీలు వేములవాడ లోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన పదిమంది కరాటే విద్యార్థులు పాల్గొన్నట్లు కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్ సోమవారం తెలిపారు. ఈ కరాటే పోటీలలో కటాస్ విభాగములో ఎస్. నిహాల్ ప్రేమ్, కె. కృతిక , ఏమ్. సమన్వితా,ఎస్. రష్మిత, ఎస్. లాస్య, ఎమ్. వర్ధిని, వి. హరిప్రీత్, ఎమ్. వర్థిని లు బంగారు పథకాలు సాధించగా ఓ. రిశ్వంత్ వెండి పథకం,జి. హర్షిల్ లు కాంస్య పథకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ తెలిపారు. అదేవిధంగా అత్యధిక బంగారు పథకాలు సాధించినా ప్రవీణ్ కుమార్ మాస్టర్ కరాటే అసోసియేషన్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ కప్ ను కైవసం చేసుకున్నారు.ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, టోర్నమెంట్ ప్రధాన ఆర్గనైజర్ మన్నన్, ప్రధాన జడ్జ్ శ్రీనివాస్, వసంత్ కుమార్, లింగయ్య, నరేష్, అల్లే రమేష్, కరాటే మాస్టర్ విశ్వ తేజ, కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్** :మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ నుండి హాజరైన సెక్యూర్ సెల్ ఆఫీసర్ మంద మకరందతో కలిసి కలెక్టర్ సోమవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై చర్చించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీకి చేపట్టిన చర్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌తో పాటు స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయాలని, నిర్ణీత సమయానికి ఎన్నికల సిబ్బంది అందరూ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకునేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్ల వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రతతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాలని అనుకోని రీతిలో ఏదైనా అగ్ని ప్రమాదం వంటివి సంభవిస్తే వెంటనే మంటలను ఆర్పివేసేందుకు వీలుగా తగిన



ఏర్పాట్లు అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు, షామియానా వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలను తు చ తప్పక పాటించాలన్నారు. పోలింగ సామాగ్రి పంపిణీ సమయంలో చెక్ లిస్ట్ ప్రకారం అందజేయాలని, పోలింగ్ రోజున ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, గట్టి బందోబస్తు ఏర్పాటు ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించి కౌంటింగ్ రోజున నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు జరపాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ బాక్సులను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్‌లకు వేసిన సీళ్లను, పోలీసు బందోబస్తును కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ ప్రక్రియలను దృష్టిలో పెట్టుకుని పాలిటెక్నిక్ కళాశాలలోని వివిధ గదులతో పాటు పరిసరాలను కూడా శుభ్రం చేయించాలని నగరపాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్‌ను ఆదేశించారు. ఇదిలా ఉండగా క్షేత్రస్థాయి పరిశీలనకు ముందు సెక్యూర్ సెల్ ఆఫీసర్ మంద మకరంద్ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ఎన్నికల పరిశీలకులు సిహెచ్.సత్యనారాయణరెడ్డి, ట్రేనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావిలతో కలిసి నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిస్ట్రిబ్యూషన్, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలపై దిశానిర్దేశం చేశారు. ఎన్నికలను పూర్తి పారదర్శకతతో తప్పిదాలకు తావు లేకుండా నిర్వహించాలని మంద మకరంద్ సూచించారు. కలెక్టర్ వెంట ఏసీపీ ప్రకాష్, ఎ న్నికల విభాగం పర్యవేక్షకులు బాలరాజు ఉన్నారు.

## నిలకడగా నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వరప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం నిలకడగా కొనసాగుతుందని ప్రాజెక్టు ఏఈ సోమవారం సాయంత్రం ఒక ప్రకటన ద్వారా తెతలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు, 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 1403.23 అడుగులు, 15.292 టీఎంసీల నీటి నిల్వతో కొనసాగుతుందని ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్‌పై అవగాహన

**ప్రజాపక్షం/కౌటాల :** మండల కేంద్రంలోని రైతు వేదికలో ఫర్టిలైజర్ యూరియా బుకింగ్ యాప్‌పై ఫర్టిలైజర్ డీలర్లకు జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ యూరియా బుకింగ్ యాప్‌లో యూరియా బుకింగ్ ఎలా చేయాలో జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకట్ వివరించారు. మండల వ్యవసాయ అధికారి పి.ప్రేమలత పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి వివరాలు అందించారు. ఈ స ందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ, రైతులు యూరియా యాఫ్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే బుకింగ్ ఐడి నెంబర్ వస్తుందని, రైతులు తమకు నచ్చిన షాపులో బుకింగ్ చేసుకోవచ్చని, కౌలు రైతులకు కూడా యూరియా బుకింగ్ అవకాశం ఉందన్నారు. పట్టాలేని భూములకు పంట నమోదు చేసినట్లయితే వారికి కూడా యూరియా బుకింగ్ అవకాశం ఉందన్నారు.

## వార్డును అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వండి

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్, నర్సాపూర్ నాల్గవ వార్డును అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థి సమీనా మన్నన్ ఓటర్లను కోరారు. సోమవారం వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడుతూ.. వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని, సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ తరపున నాల్గవ వార్డులో పోటీ చేస్తున్నానని సమీనా మన్నన్ అన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాలి

### ఐటిడిఏ పిఒ యువరాజ్ మార్మాట్..

**ప్రజాపక్షం/దస్తురాబాద్:**గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషకాహారం అందించాల్సిందిగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ అధికారులను ఆదేశించారు.మంగళవారం దస్తురాబాద్, కడెం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, కడెం(బాలూరు)గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్య,వైద్యం, భోజన ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులతో ముచ్చటించి భోజన నాణ్యత,సమయపాలనపై ప్రశ్నించారు.వండిన ఆహారాన్ని పరిశీలించి కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేశారు.కడెం ఆశ్రమ పాఠశాలలో 170 మంది విద్యార్థుల్లో 115 మంది మాత్రమే హాజరై ఉండగా,హాజరు నమోదు తప్పుడు విధంగా చేయడంపై వార్డెన్‌ను హెచ్చరించారు.దస్తురాబాద్ పాఠశాలలో పల్స్ యాప్ ఆప్‌డెట్ చేయకపోవడం,నెట్‌వర్క్ కారణాలు చూపడం,తక్కువ మోతాదులో భోజనం అందించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పల్స్ యాప్ పనితీరుపై సమీ



క్షించి,సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు.ప్రతి రోజు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని,విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నివారించేందుకు వసతి గృహాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వంటగది స్టోర్ రూమ్ తాగునీరు,మరుగుదొడ్లు,శుభ్రంగా ఉంచాలని సూచించారు.తరగతి గదుల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పి,సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు.ప్రతి విద్యార్థికి చదవడం,రాయడం రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## గులాబీమయంగా భీమ్‌గల్

### ప్రశాంత్‌రెడ్డికి బ్రహ్మరథంపట్టిన పట్టణ జనం

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా భీమ్‌గల్ పట్టణం గులాబీమయంగా మారింది. పట్టణంలో ఎటు చూసినా గులాబీ జెండా రెపరెపలాడింది. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డిచేపట్టిన ఎన్నికల ప్రచారం పట్టణంలో ప్రభంజనాన్ని సృష్టించింది. 'దూసుకెళుతున్న కారు అప్రతిహతంగా సాగుతున్న అభివృద్ధి' అనే నినాదంతో పట్టణంలోని 12 వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోలు, పాదయాత్రలు జనసందోహంగా మారాయి.

**అడుగడుగునా నీరాజనాలు**

ప్రచారంలో భాగంగా ప్రశాంత్‌రెడ్డి ప్రతి వార్డును సందర్శించగా ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి మంగళవాయిధ్యాల నడుమ 'జై తెలంగాణ జైజై వేముల' అనే నినాదాలతో పట్టణ వీధులు మారుమోగాయి.

**అభివృద్ధిపై ధీమా:**

గత పదేళ్లలో భీమ్‌గల్ పట్టణ రూపురేఖలు మార్చిన వైనాన్ని, సిసి రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల కల్ప



నను ప్రజలకు వివరించారు.

**12 వార్డులలో పర్యటన:**

ఉదయం నుండి సాయంత్రం వరకు విరామం లేకుండా పట్టణంలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ ప్రతి ఓటరును పేరుపేరునా పలకరించారు.

మున్సిపాలిటీ పురోగతి : భీమ్‌గల్‌ను మున్సిపాలిటీ మార్చి నిధుల వరద పారించిన విషయాన్ని గుర్తుచేస్తూ అభివృద్ధి కొనసాగాలంటే కారుగుర్తుకే ఓటు వేయాలని కోరారు.

**బ్రహ్మరథంపట్టిన ఓటరు:**

ముఖ్యంగా యువత వృద్ధులు ప్రశాంత్‌రెడ్డి ప్రచారానికి భారీగా తరలివచ్చారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ తమ మద్దతు ఎప్పటికీ బీఆర్‌ఎస్ పార్టీకేనని స్పష్టం చేశారు.పట్టణంలోని ప్రధాన కూడళ్లని గులాబీ తోరణాలు, జెండాలతో నిండిపోయి పండగ వాతావరణాన్ని తలపించాయి.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/హాజీపూర్ :** హాజీపూర్ మండల పరిధిలోని దొనబండ గ్రామంలో ఉన్న జడ్‌పిఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 2005–2011 విద్యా సంవత్సరాల మధ్య పదోతరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు 15 సంవత్సరాల సుదీర్ఘ విరామం అనంతరం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సోమవారం రోజున అదే పాఠశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమ్మేళనం నిర్వహణకు ముందుగా పూర్వ విద్యార్థులందరి ఫోన్ నంబర్లను సేకరించి ప్రత్యేకంగా ఒక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. ఈ గ్రూప్ ద్వారా ప్రతి పూర్వవిద్యార్థిని సంప్రదించి కార్యక్రమానికి ఆహ్వానించంతో సంవత్సరాల అనంతరం మళ్ళీ కలుసుకునే అరుదైన అపూర్వమైన అవకాశం లభించింది. కాలానికి సంబంధించితన మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

## ముగిసిన ఎన్నికల ప్రచారం.. మూగబోయిన సౌండ్స్..

**ప్రజాపక్షం/బైంసా :**బైంసా పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గత ఆరు రోజులుగా హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం సోమవారం ముగిసింది.బరిలో ఉన్న అభ్యర్థులు ఆరు రోజుల పాటు ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ఓటు వేయాలని అభ్యర్తించారు.ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆకర్షణీయమైన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నారు.ఎన్నికల్లో ఓటర్లు ఎవరెవరికి అవకాశం కల్పిస్తారో వేచి చూడాలి మరీ..

## ఈ నెల 20వ తేదీలోగా రైతులు పత్తి విక్రయించాలి

**ప్రజాపక్షం/మంచిర్యాల :** జిల్లాలోని రైతులు ఈ నెల 20వ తేదీలోగా తమ వద్ద ఉన్న పత్తిని విక్రయించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి మహ్మద్ షాహబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 202526 పత్తి సీజన్‌కు సంబంధించి కనీస మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రైతులు తమ సమీపంలోని సిసిఐ కొనుగోలు కేంద్రాలలో ఈ నెల 20వ తేదీలో విక్రయించాలని తెలిపారు. ఈ మేరకు ముందస్తు సమాచారం అందించడం జరుగుతుందని రైతులు ఈ విషయాన్ని గమనించి తమ వద్ద ఉన్న పత్తిని విక్రయించి లబ్దిపొందాలని తెలిపారు.

## గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.. సర్పంచ్ లావణ్య శ్రీనివాస్..

**ప్రజాపక్షం/ముధోల్:**గ్రామాభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని అష్టా గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ అన్నారు.సోమవారం ముధోల్ మండలంలోని అష్ట గ్రామంలో గల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తొమ్మిది అంశాలపై చర్చించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సభలో వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించి ప్రజలకు నీటి సరఫరా,స్థానిక వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని,పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని,యువతకు జూదం వల్ల కలిగే నష్టాలను వివరించడం తోపాటు పలు అంశాలను గ్రామపంచాయతీ సర్పంచ్ తో కలిసి పాలకవర్గం సభ్యులు చర్చించారు.ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.ప్రజల అభిప్రాయం మేరకు ముందుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సురుగుల సావిత్రి కోటయ్య,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి:సిఐ గడ్డం నగేష్

**ప్రజాపక్షం/కమ్మర్‌పలి:**క్రీడలు మానిసకోల్లాసాన్ని సేహభావాన్ని పెంపొందిస్తాయని ఏసీబీ సిఐ గడ్డం నగేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో 8వ సబ్‌జూనియర్ ఇంటర్ జిల్లా వాలీబాల్ ఛాంపియన్‌షిప్ 2026 ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన ఏసిబి సిఐ గడ్డం నగేష్, సర్పంచ్ కొత్తపల్లి హారిక పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరిలో పట్టుదల, కృషి ఉంటే దేనినైనా సాధించవచ్చన్నారు. క్రీడలు యువతకు డ్రగ్స్ మాదకద్రవ్యాల నుండి దూరం చేస్తాయని అంతేగాకుండా క్రీడలతో క్రీడా కోటలో జాబ్స్ సంపాదించే అవకాశాలు రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని తెలిపారు. బాలికల విభాగంలో మొదటి బహుమతి నిజామాబాద్ రెండవ మహబూబ్‌నగర్, మూడవ కరీంనగర్, నాల్గవ మెదక్, బాలుర విభాగంలోమొదటి బహుమతి వరంగల్, రెండవనిజామాబాద్, మూడవ ఖమ్మం, 4వ బహుమతి రంగారెడ్డి జిల్లాలు గెలుపొందాయని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హన్మంత్‌రెడ్డి, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జల రమేష్‌బాబు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లేష్‌గౌడ్, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ట్రెజరర్ శ్రీకృష్ణ, జిల్లా ట్రెజరర్ ఏనుగు గంగారెడ్డి, పీడీ నాగభూషన్, ఉపసర్పంచ్ అశోక్, కమ్మర్‌పల్లి వాలీబాల్ అసోసియేషన్ కార్యవర్గం అజారుద్దీన్, విక్రమ్, చైతన్య పాల్గొన్నారు.

# నేడు నోట్ల జాతర రేపు ఓట్ల జాతర

## ముగిసిన పురపాలక ప్రచార హోరు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:**పురపాలక పోరులో సోమవారంతో ప్రచార హోరు ముగిసింది. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డుల గాను 16,824 ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 8231, మహిళలు 8592, ఇతరులు ఒకరు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలలో ప్రచారానికి అభ్యర్థులకు తక్కువ సమయం కేటాయించడంతో అభ్యర్థులు వారి ఓటర్లనే ప్రచార వారదులుగా వినియోగించుకున్నారు. ప్రచారానికి వచ్చే వారికి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం పురుషులకైతే మందును సైతం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పురపాలక పోరులో 15 వార్డులకు గాను వివిధ పార్టీలకు చెందిన 61 మంది అభ్యర్థులు పోటీలో నిల్వగా అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు వారి నాయకుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటును అభ్యర్థించారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ భారత్ రాష్ట్ర సమితి కి చెందిన అభ్యర్థులు గత పది సంవత్సరాల కాలంలో వారి పార్టీ అవలంబించిన సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి మరలా తీసుకువెళ్లి ఓట్లు అభ్యర్థించారు. మొదటిసారి సుల్తానాబాద్ పురపాలక పోరులో 15 వార్డుల్లో అభ్యర్థులను ప్రకటించి భారతీయ జనతా పార్టీ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. సోమవారం ప్రచార హోరు ముగియడంతో మంగళవారం పూర్తిస్థాయిలో అభ్యర్థులు మందు డబ్బుల పంపిన పైన దృష్టి సారించనున్నారు. ప్రత్యర్థి ఓటరుకు పంచే విధానం అన్ని అనుసరించి దానికన్నా ఎక్కువ రేట్లు డబ్బు ఓటర్కు చేరే విధంగా ఒకరి కంటే ఒకరు వారి ప్రణాళికలను రచిస్తున్నారు. ఇప్పటికే ప్రచార సమయంలో పలువురు అభ్యర్థులు ఇంటింటికి చికెన్ మందు బాటిల్ పంపిణీ చేయగా కొందరు ఏకంగా మటన్ సైతం పంపిణీ చేశారు. గెలుపే లక్ష్యంగా భావించిన కొందరు అభ్యర్థులు డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేయడంలో వెనుకాడడం లేదు. ఓటుకు ఐదువేలకు పైనే పంపిణీ చేయడానికి పలువురు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని సుల్తానాబాద్ లో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. వారికి వారు ఓటర్లకు పంపిణీ కి సరిపడా మందు ఇదివరకే సమకూర్చుకున్నారని వినికిడి. మొత్తానికి సోమవారం జరిగే నోట్ల జాతర మంగళవారం జరిగే ఓట్ల జాతరపై ప్రభావం చూపుతుందని పలువురు వారి అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి అభ్యర్థులు పంపిణీ చేస్తున్న మద్యం డబ్బులను అధికారులు అడ్డుకోవడంలో వారి ప్రయత్నం ఫలిస్తుందో వేసి చూడాలి.







# ఆర్థిక అవగాహన పెంపొందించాలి: ఇంచార్జి కలెక్టర్ గరిమ

## ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:** ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆద్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారం సంద ర్భంగా రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ) సభ్యుల సమక్షంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జనాభాలోని వివిధ వర్గాలలో ఆర్థిక అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారాన్ని అమలు చేస్తుందని వివరించారు. ఈ నెల 09 వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కేవైసీ సురక్షిత బ్యాంకింగ్‌కు మీ మొదటి అడుగు అనే థీమ్‌తో పాటించాలని ప్రతిపాదించారని తెలిపారు. నో యువర్ కస్టమర్ (కేవైసీ) సెంట్రల్ కేవైసీ రిజిస్ట్రీ (సీకేవైసీ కేవైసీ సంబంధిత మోసాలు మనీ మ్యూలింగ్‌కు వ్యతిరేకంగా జాగ్రత్తలతో సహా, ఖాతా క్రమశిక్షణను పాటించడం, ప్రజలలో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) సమన్వయంతో జిల్లాస్థాయిలో అనేక ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.ఆర్బీఐ, బ్యాంకులు ఎప్పుడూ మెయిల్‌లు, ఎస్ఎంఎస్ లు పంపదు లేదా బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు మొదలైన వ్యక్తిగత సమాచారాన్ని అడిగే కాల్‌లు చేయదని స్పష్టం చేశారు. వివిధ సోషల్ మీడియాల ద్వారా మొబైల్ ఫోన్లకు వచ్చే ఆఫర్లు, లింకులు, ఫోన్లకు స్పందించ వద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు తదితరులు ఉన్నారు.

# యూరియా యాప్.. కష్టాలు పడుతున్న రైతులు



**ప్రజాపక్షం/ఎడపలి:**యూరియా యాప్‌లో యూరియా బుక్ చేసుకున్న యూరియా పొందలేక రైతులు అవస్థలు పడుతున్నారు. ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన యూరియా యాప్ రైతులకు ఇబ్బందులు సృష్టిస్తుందని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి యూరియా ఉన్నప్పటికీ, యాప్తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో బస్తాల యూరియా ఉన్నట్లు యాప్‌లో చూపిస్తుండగా రైతులు బుకింగ్ చేసుకున్న సర్వర్ మోరాయించడంతో యూరియాను మాత్రం పొందలేక ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. యాప్ కోసం రైతులు పనులు మానేసి చూసుకోవాల్సి వస్తుందని, యూరియా ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో అర్థం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే యాప్ ను నిలిపివేసి, పాత పద్ధతితోనే యూరియా అందించాలని యాప్‌లో బుక్ చేసుకోరాక యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

**యూరియా యాప్ తో రైతుల అవస్థలు..**

యూరియా ఎరవుల పంపిణీ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్ రైతులకు ఉపయోగపడాల్సిన స్థితి పోయి, ఇప్పుడు తలనొప్పిగా మారుతోంది. యాప్ వాడకంపై కనీస అవగాహన లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్వర్ మోరాయించడంతో రైతులు గంటల తరబడి యూరియా సెంటర్ల వద్ద ఎదురు చూసినా ఆప్ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెట్‌వర్క్ సమస్యలు, సర్వర్ డౌన్ కావడం, టెక్నికల్ లోపాలు తరుచూ ఎదురవుతున్నాయని రైతులు చెబుతున్నారు. యాప్ ద్వారా పారదర్శకత తీసుకరావాలన్న ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయినా, అమలు లోపాలు, నిర్లక్ష్యం వల్ల ఆ ఉద్దేశ్యం నెరవేరడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. లేకపోతే సాగు కాలంలో యూరియా కొరత మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# చివరి రోజు పోటాపోటీగా సాగిన ఎన్నికల ప్రచారం




**ప్రజాపక్షం/బోధన్:**మున్సిపల్ ఎన్నికల ప్రచారం సోమవారం చివరి రోజు కావడంతో బోధన్ పట్టణంలో ప్రభుత్వ సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ పోటాపోటీగా పట్టణంలోని పలు వార్డులలో అభ్యర్థులకు మద్దతుగా ప్రచారాలు నిర్వహించారు. ప్రచారానికి చివరి రోజు కావడంతో పార్టీల అభ్యర్థులకు మద్దతుగా వార్డులలో సుడిగాలి పర్యటన చేశారు. పట్టణంలోని 38వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు, అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మేజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. బోదన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిపై ఓటర్లకు వివరించారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా పట్టణ అభివృద్ధికి కోట్ల రూపాయాలు వెచ్చించారని అన్నారు. బోధన్ పట్టణంలోని 38వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గుర్తు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మూడోసారి ఛైర్మన్ పీఠం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి దేశంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలన గురించి, ఎన్నికల ప్రచారాలలో ఓటర్లకు వివరించారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గుర్తు కమలం పువ్వుకు ఓటు వేసి పట్టణ అభివృద్ధి చేసేందుకు పార్టీ అభ్యర్థులకు సహకరించాలని ఓటర్లను కోరారు. మజీలీస్ పార్టీ అభ్యర్థులు సైతం మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర నాయకులతో వార్డులలో ముమ్మర ప్రచారం కొనసాగించారు. వారి పార్టీ అభ్యర్థుల గుర్తు పతంగి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పట్టణ ఓటర్లను కోరారు. ఈ నెల 11వ తేదిన పట్టణ ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకొని పట్టణాల అభివృద్ధి కొరకు సహకరించాలని అన్నారు. మరి ఓటర్లు ఎవరికీ పట్టం కట్టేనో.. వేచి చూడాల్సిందే..

# ఆర్‌బిఐ పైనాన్సియల్ లిటరసీ వీక్ 2026 పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నిజామాబాద్:**రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఆధ్వర్యంలో ఈనెల 9 నుంచి 13 వరకు నిర్వహించనున్న పైనాన్సియల్ లిటరసీ వీక్ 2026 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవైసీ యువర్ ఫస్ట్ స్టెప్ టు సేప్ బ్యాంకింగ్ అనే అంశంపై ఈ యేడాది పైనాన్సియల్ లిటరసీ వీక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో నో యువర్ కస్టమర్ నిబంధనలపై అవగాహన పెంపొందించటం సెంట్రల్ కేవైసీ రిజిస్ట్రీ ప్రాముఖ్యత, ఖాతా భద్రత, కేవైసీకి సంబంధించిన మోసాల నివారణ, మనీ మ్యూలింగ్ వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్థిక అవగాహన మరింత విస్తృతంగా చేరేలా గ్రామసభలు, అవగాహన శిబిరాలు, సమావేశాల ద్వారా బ్యాంకులు, సంబంధిత శాఖలు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్ఆర్‌ఎల్‌ఎం పరిధిలోని స్వయం సహాయక సంఘాలు, గ్రామసంఘాలు, మండల సమాఖ్యలు ద్వారా విస్తృతస్థాయలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని తెలిపారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో కూడా పట్టణ స్వయం సహాయక సంఘాలు, వార్డు స్థాయి సంఘాల సమావేశాల ద్వారా పైనాన్సియల్ లిటరసీ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరముందని అడిషనల్ కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ సునీల్ పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని పల్లె దావఖాన..



**ప్రజాపక్షం/నేరడిగొండ:**నేరడిగొండ మండలంలోని వాంకిడి గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన నూతన పల్లె దావఖాన పూర్తయిన గత కొన్ని సంవత్సరాలుగా ప్రారంభానికి నోచుకోక నిరుపయోగంగా ఉంది,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించలనే ఉద్దేశంతో పల్లె దావఖానాలను నిర్మించారు.కానీ సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఇప్పటికీ ఆరోగ్య,శాఖకు భవనాన్ని అప్పగించక పోవడంతో ప్రారంభానికి నోచుకోక రోగులకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదని,పేర్కొంటున్నారు.దరిమిల రోగులు దూర ప్రాంతాలకు వెళ్ల వలసి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి త్వరలో ప్రారంభించాలని వాంకిడి ఏరియా ప్రజలు కోరుతున్నారు.

# గోపాల్‌రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'మేరా యువ భారత్'' క్రీడోత్సవాలు ప్రారంభం..

**ప్రజాపక్షం/బైంసా:**కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన ''మేరా యువ భారత్(యం.వై.బి)'' పథకం ఆధ్వర్యంలో గోపాల్‌రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారీ స్థాయిలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ పోటీల ప్రారంభానికి సంకేతంగా కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ళ బుచ్చయ్య,టాస్ వేశారు ప్రారంభించారు.ఈ సందర్భంగా బుచ్చయ్య మాట్లాడుతూ,విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో అవసరం అని పేర్కొన్నారు.ఆదిలాబాద్ నుంచి మేరా యువ భారత్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సురేష్, మెంబర్ మజార్ ఆధ్వర్యంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఓం ప్రకాష్ విద్యార్థుల కోసం ఆటల పోటీలను అధికారికంగా ప్రారంభించారు.ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ.సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ'' అనే సూత్రాన్ని గుర్తు చేస్తూ క్రీడల ప్రాముఖ్యతను వివరించారు.ఈ పోటీలకు ఎంపైర్లుగా డా.కొసరి సంతోష్ కుమార్ మాతంగి రాజయ్య వ్యవహరించారు.కార్యక్రమంలో కళాశాల (ఐక్యూఏసి సమన్వయం కర్త యు.రవి కుమార్,సిపిడిసి అధ్యక్షుడు డాక్టర్ నాగేష్,కార్యదర్శి మనోజ్ కుమార్,వాడేకర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. అలాగే అధ్యాపకులు గుంత సుధాకర్,డా.కల్పన,కిషన్,అర్షియా సుల్తానా,హుజ్మ సమీన్,కొసరి శ్రావణ్య,అబ్దుల్లా మజార్,అహ్మద్ అక్తర్ రసూల్,ఇమ్రాన్,వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రికి మిట్టపల్లిసన్మానం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :**కేంద్ర సాంస్కృతిక పర్యాటక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని సుల్తానాబాద్ నాలుగో వార్డ్ అభ్యర్థి మిట్టపల్లి ప్రవీణ్ ఘనంగా సన్మానించారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రామగుండం వెళుతున్న కిషన్ రెడ్డిని బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సుల్తానాబాద్ బిజెపి శ్రేణులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మిట్టపల్లి ప్రవీణ్ శాలువాతో సత్కరించారు.

## నీటి సమస్య రాకుండా చూస్తాం: ఎఇ

**ప్రజాపక్షం/ముత్తారం :** రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూస్తామని ఏఈ కీర్తన అన్నారు.సోమవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామ సర్పంచ్ మెంగాని సమత తిరుపతి తోపాటు ఉప సర్పంచ్ ఉప సర్పంచ్ తో కలిసి వాటర్ ట్యాంక్ ని అలాగే పైప్ లైన్ ను పరిశీలించారు.అనంతరం ఏఈ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా ఉండేందుకోసం ఇప్పటినుండే యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఎక్కడా నీటి ఎద్దడి రాకుండా చూసేందుకు,పైప్ లైన్ లో ఏమైనా లీకేజీలు ఉన్నట్లయితే మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెంగని సమత తిరుపతి,మిషిన్ భగీరథ క్యూసి ఏఈ ప్రవీణ్,ఏఈ కీర్తన,గ్రీడ్ ఏఈ శ్రేష్ఠ తోపాటు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల మున్సిపాలీటి ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డం మౌనిక లక్ష్మి పతికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ సారంగాపూర్ మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, సీనియర్ నాయకులు ఎండబెట్ల ప్రసాద్, గడ్డ మధు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గడ్డం మౌనిక లక్ష్మి పతిలను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపిడిఓకు సమ్మె నోటిసీలు

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రం లోనిఎంపిడిఓ కార్యలయంలో గ్రామ పంచాయితీ కార్మికులు ఈ నెల 12న దేశ వ్యాప్త సమ్మెకు మద్దతు ప్రకటిస్తూ సమ్మె నోటీసులను స్థానిక ఎంపిడిఓ శ్రీలేఖకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నర్సయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టాల ద్వారా కార్మికులకు నష్టం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చయాలని, మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్, కమల్, శ్రీను, శేఖర్, రమేష్, నరేష్, మల్లేశం, ఎల్లయ్య, రాజు తదితరులు ఉన్నారు.

## నూతన సేవా అధ్యక్షురాలికి స్వాగతం పలికిన సేవా సభ్యులు



**ప్రజాపక్షం/రామగిరి:** సోమవారం సెంటినరీకాలనీ సేవా భవన్ నందు నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సేవా అధ్యక్షురాలిగా నూతనంగా విచ్చేసిన శ్రీమతి ఎస్.తిరుమల మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ సతీమణి శ్రీమతి కే.వెంకట లక్ష్మి నాగేశ్వరరావు,సేవా సభ్యులు పుష్పగుచ్చాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి స్వాగతించారు.సేవా సభ్యులందరూ తమను పరిచయం చేసుకుని తాము నేర్చుకున్న వృత్తి విద్యల గురించి, పొందుతున్న స్వయం ఉపాధి గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన సేవా అధ్యక్షురాలు తిరుమల మధుసూదన్ మాట్లాడుతూ ఇంత మంచి అవకాశం వేరే కంపెనీలలో ఉండదని, చక్కగా మహిళలు నిరుద్యోగ యువత జీవనోపాధి పొంది కుటుంబానికి ఆర్థిక చేయూత అందించే వృత్తి శిక్షణలు సింగరేణి సేవాసమితి తోనే సాధ్యం. మీరు చాలా రకాల వృత్తులు నేర్చుకున్నారని తెలిసి ఆనందంగా ఉందని అన్నారు.అయితే నేర్చుకున్నశిక్షణ వినియోగించి ఆర్థికంగా కుటుంబానికి సహకరించినపుడే ఫలితం ఉంటుంది. మీరందరూ సొంత యూనిట్లు నెలకొల్పుకుని సంపాదిస్తూ నలుగురికి ఉపాధి కల్పించవలసిందిగా కోరుకుంటున్నని అన్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపియం సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి అరుణ,సేవా సభ్యులు పాల్గొన్నారు.

## కోనేటిలో పుణ్యస్నానాలు స్వామి వారికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచి భక్తుల కోరికలను తీర్చే కొంగుబంగారంగా విరుజల్లుతున్న మండల కేంద్రంలోని శ్రీ కనక సోమేశ్వర స్వామి ఆలయంలో భక్తులు సోమవారం పెద్ద ఎత్తున స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు జరిపించారు. వేకువ జాము నుండి ఎత్తైన కొండపైకి కాలినడకన చేరుకుని పవిత్ర కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. కాగా స్వామివారిని దర్శించుకున్న భక్తులకు కొండ కింద గ్రామ సర్పంచ్ లక్ష్మ ణ్, సతీమణి వనిత దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రాజేష్ అశోక్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ జూనియర్ అసిస్టెంట్ మనోహర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సంఘ రాజన్న వైస్ చైర్మన్ ఇల్లెందుల తుకారాం, సభ్యులు ముష్కరి రమేష్, రాజం,రెవెన్యూ పంచాయతీ సిబ్బంది, భక్తులు, తదితరులు ఉన్నారు.

## ప్రగతిలో 40వ వార్షిక క్రీడా మహోత్సవం

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల 40 సంవత్సరాల ప్రస్థానాన్ని ఘనంగా జరుపుకుంటూ నిర్వహించిన 40వ వార్షిక ఆన్యువల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం సోమవారం జరిపారు.ఈ సందర్భంగా విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సమతుల్యతనిచ్చే విధంగా ఏర్పాటు చేసిన వేడుకలు విద్యార్థులు,తల్లిదండ్రులు, అతిథుల నుంచి ప్రశంసలు అందుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల నాలుగు దశాబ్దాల విజయగాథను వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ముఖ్య అతిథిగా హాజరైన తహసిల్దార్ నాగార్జున తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమ ఆరంభంలో విద్యార్థులు ప్రదర్శించిన స్వాగత నృత్యం సభకు హాజరైన అతిథులను ఆకట్టుకుంది.అనంతరం విద్యార్థులు నిర్వహించిన శాసనబద్ధమైన పరేడ్, రిబ్బన్స్, రింగ్స్, శారీ యాక్టివిటీ, యోగ చాప్ ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. బాలబాలికలు రూపొందించిన పిరమిడ్స్, సూర్య నమస్కారాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు ప్రదర్శించిన మాస్ డ్రిల్, ఏరోబిక్స్ కార్యక్రమాలు సభలో ఉత్సాహాన్ని నింపాయి.ఈ సందర్భంగా తహసిల్దార్ నాగార్జున మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనం, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యతో పాటు శారీరక దృఢత్వానికి ప్రాధాన్యతనిస్తూ ప్రగతి పాఠశాల నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు.పాఠశాల చైర్మన్ మోర హన్మాండ్లు మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా ప్రగతి పాఠశాల విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ సమాజానికి సేవలందిస్తున్నదని తెలిపారు. ప్రిన్సిపాల్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయులు,పిఈటిలు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కండువా మార్చిన నాయకులకు ఓట్లతో తగిన బుద్ధి చెప్పాలి

### జగిత్యాల తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

**ప్రజాపక్షం/రాయికల్ :** అధికారం,అవకాశం కోసం కండువా మార్చిన నాయకులకు ఓట్లతో తగిన బుద్ధి చెప్పాలని జగిత్యాలతొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. సోమవారంరాయికల్ పట్టణంలో మాజీ మంత్రి రాజేశం గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు అభ్యర్థుల తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయికల్ పట్టణంలో మున్సిపల్ లో పోటీ చేస్తున్న 12 వార్డు అభ్యర్థుల్లో పది మంది అభ్యర్థులు గతంలో పనిచేసిన అనుభవం, మరియు వార్డు ప్రజలకు చేసిన సేవ అభివృద్ధితో మళ్ళీ తిరిగి వారిని కౌన్సిలర్ గా గెలిపిస్తామని ప్రజల స్వచ్ఛందంగా చెబుతున్నారని అన్నారు. అది సుద్ద తప్పు మున్సిపల్ కు వచ్చే నిధులకు ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం ఉండదని అన్నారు. కేంద్రం మెడలు వంచి తెలంగాణ సాధించిన కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల్ని కౌన్సిలర్ లు గా గెలిపిస్తే రాయికల్ పట్టణం మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. 15 ఫైనాన్స్ నిధులు నేరుగా మున్సిపల్ అకౌంట్ లోకి వస్తాయని అన్నారు. చైర్మన్ మరియు కౌన్సిలర్ల ఏకభిప్రాయంతో ఆ నిధులను తీర్మానం చేసుకొని పనులు చేసుకోవచ్చని అన్నారు. కెసిఆర్ గారు చేసిన అభివృద్ధి రాయికల్ పట్టణంలో కనిపిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా కూడా ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదు అని అన్నారు. అధికారం కోసం అవకాశం కోసం కండువా మార్చిన నాయకులకు ఓట్లతో తగిన బుద్ధి చెప్పి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అనిల్ బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి కట్కం రవి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మరంపెల్లి రాణి సాయి కుమార్, ఉదయ శ్రీ ,రాయికల్ మండల అధ్యక్షుడు బర్కాం మల్లేష్,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కైరం రమణ, కన్నాక మహేందర్, పట్టణ మండల నాయకులు, తదితరులు ఉన్నారు.

## డిజిటల్ సమృద్ధి గ్రామ పంచాయతీగా ఓడేడ్ గ్రామం ఎంపిక

**ప్రజాపక్షం/ముత్తారం :** డిజిటల్ సమృద్ధి గ్రామ పంచాయితీ గా ఓడేడ్ గ్రామం ఎంపికైనట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామపంచాయతీ ఆవరణంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ మాట్లాడారు. పైలట్ ప్రాజెక్ట్ ఒడేడు గ్రామం ఎంపిక కావడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమృద్ధి గ్రామ్ ఫిజికల్ సర్వీసెస్ పైలట్ ప్రాజెక్ట్ కోసం ఎంపికైన పరిమిత సంఖ్యలోని గ్రామాల్లో ఓడేడ్ ఒకటిగా నిలిచిందని అన్నారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామంలో భౌతిక, డిజిటల్ సేవలను అనుసంధానిస్తూ ఒక సమగ్ర సేవా నమూనాను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఓడేడ్ గ్రామంలో సమృద్ధి కేంద్రం ఏర్పాటు చేయబడింది. దీని ద్వారా గ్రామస్తులు కింది సేవలను పొందుతున్నారు:టెలీమెడిసిన్: నిపుణులైన వైద్యులతో డిజిటల్ సంప్రదింపులు.ఈగవర్నెన్స్: ప్రభుత్వ పథకాల దరఖాస్తులు సర్టిఫికెట్ల జారీ.డ్రోన్ సేవలు: వ్యవసాయం కోసం ఆధునిక డ్రోన్ సాంకేతికత వినియోగం.హైస్పీడ్ ఇంటర్నెట్: భారత్ నెట్ మౌలిక సదుపాయాల ద్వారా ఇంటింటికీ హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ అందుతుందన్నారు. సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి, ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, వార్డు సభ్యులు ఎండి కాజా, నరెడ్ల రమేష్, దాసరి దామోదర్ గౌడ్ తోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## 12నదేశవ్యాప్త సమ్మె



**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో సోమవారం సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వి.బి.జి రామ్ బిల్లును రద్దు చేసి జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని 2025 విద్యుత్ సవరణ బిల్లును,విత్తన చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ల సాధన కోసం ఈనెల 12న దేశవ్యాప్త సమ్మె జరగనుందని అందులో భాగంగానే ముత్తారం మండల కేంద్రంలో ర్యాలీ ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఉద్యోగ కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, నాయకులు శోభ, సుమతి,నాదం,రాజ్ కుమార్,శ్రీనివాస్ తో పాటు పాల్గొన్నారు.

## కుక్కల బెడదను నియంత్రించాలి...

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండల కేంద్రంలో కుక్కల నియంత్రణ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానకూడలల్లో పదుల సంఖ్యల్లో కుక్కలు సంచరిస్తుండడంతో వీధుల్లో తిరగాలంటే భయందోళనలకు గురవుతున్నామని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇటీవల కొంత మంది కుక్క కాటుకు గురై, ఆసుపత్రుల వెంట తిరుగుతున్నామని ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. అధిక సంఖ్యలో కుక్కలు వీధుల్లో సంచరించడంతో రేబిస్ లాంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయాని, ఇప్పటికైన గ్రామ పంచాయితీ పాలక వర్గం ఇట్టి సమస్యపై దృష్టి సారించి కుక్కల బెడద నుండి తప్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో భక్తులకు అన్నదానం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని రాఘవపేట గ్రామంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అద్దకానికి వెళ్లిన అమ్మవారు ఆదివారం గ్రామానికి చేరుకోగా ఘనంగా ఊరేగింపు నిర్వహించి ఆలయంలో ప్రతిష్టించారు. సోమవారం భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ ప్రారంభించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.